MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

GHMC hmda Growing Global TS-bPASS

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
గురువారం 14 -8-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


# ఇండియాస్ 100 మోస్ట్ ఇన్ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ - 2025' జాబితాలో శ్రీధర్ బాబుకు చోటు



రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ తాజాగా ప్రకటించిన 'ఇండియాస్ 100 మోస్ట్ ఇన్ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ -2025' జాబితాలో ఆయనకు చోటు లభించింది. తమ సమర్థవంతమైన నాయకత్వం, నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహిమిస్తూ భారత్ ను ఏఐ రంగంలో అగ్రగామిగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్న వ్యక్తులకు ఇందులో చోటు కల్పించారు. విధాన రూపకర్తల విభాగంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, పీయూష్ గోయల్, కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఇండియా ఏఐ మిషన్ సలహాదారు ఆకృత్ వైష్, ఇండియా ఏఐ మిషన్ సీఈవో, ఎన్ఐసీ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్, ఎన్ పీసీఐ సీఈవో దిలీప్ అస్బే, నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్, నాస్కామ్ మాజీ అధ్యక్షులు దేబజాని ఘోష్ తదితర ప్రముఖులను ఎంపికయ్యారు.

- శ్రీధర్ బాబు కృషితో ఏఐ రంగంలో రోల్ మాడల్ గా తెలంగాణ
- గ్లోబల్ ఏఐ సమ్మిట్ నిర్వహణలోనూ మంత్రి శ్రీధర్ బాబు కీలక పాత్ర
- సీఎం రేవంత్ నాయకత్వంలో ఏఐ క్యాపిటల్ ఆఫ్ ది గ్లోబ్ గా తెలంగాణ : శ్రీధర్ బాబు

క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి

మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ఏఐ రంగంలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ మారిందని, అందుకే ఆయనను ఈ జాబితాలో చేర్చినట్లు అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ నిర్వాహకులు ప్రకటించారు. 'బాధ్యతాయుతమైన ఏఐ అమలు కోసం సమగ్ర ఏఐ ఆధారిత తెలంగాణ స్ట్రాటజీ అండ్ రోడ్ మ్యాప్ ను రూపొందించడంలో కీలకంగా వ్యవహరించారు. గుడ్ గవర్నెన్స్, నూతన ఆవిష్కరణలు, సురక్షితమైన డేటా షేరింగ్‌ను ప్రోత్సహించేలా దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్ ను ప్రారంభించేందుకు చొరవ చూపారు' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును కొనియాడారు. 'గ్లోబల్ ఏఐ

మిగతా 8లో



# దంచికొట్టనున్న వాన..!

హైదరాబాద్ : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో వర్షం మళ్లీ మొదలైంది. నగర వ్యాప్తంగా మోస్తరు వర్షం కురుస్తుంది. మరో రెండు గంటల్లో భారీ వర్షం, సాయంత్రం సమయానికి అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలంగాణ వెదర్‌మ్యాన్ ఎక్స్ వేదికగా ప్రకటించారు. కాబట్టి నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. వీలైనంత వరకు ఇండ్లకే పరిమితం కావాలని,అత్యవసర పరిస్థితుల్లోనే బయటకు రావాలని సూచించారు. ఇక ప్రయివేటు ఉద్యోగులు సాధ్యమైనంత వరకు వర్క్ ఫ్రమ్ హెూమ్‌కు ప్రిపరేన్స్

2లో

# భాదితులకు భరోసాగా సఖి కేంద్రాలు.

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మహిళల రక్షణకు మరింత చేరువుగా సఖి వన్ స్టాప్ సెంటర్లు
- అన్యాయానికి గురైనా మహిళలు తక్షణ సాయం కోసం హెల్ప్ లైన్ 181 ఫోన్ నెంబర్ ను వినియోగించుకోవాలి
- ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలోని సఖి కేంద్రం, షీ టీమ్, భరోసా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



3లో

# రైతుకు ప్రాణసంకటంగా మారుతున్న పురుగు మందుల పిచికారి

**అనంతపూర్, ఆగష్టు 13(క్రైమ్ మిర్రర్):** వ్యవసాయంలో పురుగు మందుల ప్రాధాన్యం ఎంతున్నా, వాటి వినియోగంలో నిర్లక్ష్యం రైతు ఆరోగ్యానికి పెద్ద ముప్పును తెస్తుంది. దిగుబడులు, నాణ్యత కాపాడుకోవడం కోసం రైతులు చీడపీడల నియంత్రణకు క్రిమిసంహారక మందులను విస్తృతంగా వాడుతున్నారు. కానీ మోతాదు, పద్ధతి, రక్షణా చర్యలు పాటించకపోతే – పంటతో పాటు రైతుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుంది.

**నానాటికి పెరుగుతున్న పురుగు మందుల వాడకం**

వ్యవసాయశాఖ లెక్కల ప్రకారం, వాణిజ్య పంటలపై పంట కాలంలో సగటున 6%-%10 సార్లు రసాయనల పిచికారీ జరుగుతోంది. కొంతమంది రైతులు ఒక్క సీజన్‌లో 15 సార్లకుపైగా కూడా స్ప్రే చేస్తున్నారు. ఫలితంగా, రైతులకు ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. తెలంగాణలో ఇటీవల కాలాల్లో పురుగు మందుల ప్రభావంతో 250 మందికిపైగా రైతులు ప్రాణాలు కోల్పోయారు అలాగే దేశ వ్యాప్తంగా ఎంతో మంది రైతులు ప్రతి సంవత్సరం ప్రాణాలు కోల్పోతున్నారు, అనారోగ్యం బారిన పడుతున్నారు అంటే పరిస్థితి ఎంత ప్రమాదకరంగా వుందో అర్థమవుతుంది

**అవసరమైతేనే మందులు పిచికారి చేయడం ఉత్తమం**

ప్రతి చిన్న చీడపీడకూ వెంటనే మందులు పిచికారి చేయడం అవసరం లేదు. పంటలో చీడపీడల చేసే నష్టం ఎకనామిక్ థ్రెషోల్డ్ లెవెల్ దాటినప్పుడు మాత్రమే మందులు వాడాలి. లేకపోతే పంటకు మేలు చేసే కందిరీగలు, తేనేటీగలు, అక్షింతల పురుగులు కూడా చనిపోతాయి.

**సరైన మందు -సరైన మోతాదు**

పంట రకానికి, చీడపీడల రకానికి సరిపోయే మందును మాత్రమే ఎంపిక చేయాలి. ఎక్కువ మోతాదు పిచికారి చేస్తే తొందరగా చస్తాయి అన్న అపోహ వదలాలి. అధిక మోతాదు వలన పురుగుల రోగనిరోధక శక్తి పెరుగుతుంది, ఖర్చు పెరుగుతుంది, పంటకు హాని జరుగుతుంది.

**సరైన పరికరాల వాడకం**

స్ప్రేయర్లు, దస్తర్లు శుభ్రంగా ఉంచి, సరిగ్గా పనిచేస్తున్నాయో లేదో చెక్ చేసుకోవాలి. చేత్తో పొడి మందులు చల్లడం మానేయాలి. పిచికారీ సమానంగా, ఆకుల కింద భాగానికీ తగిలేలా చేయాలి.

**వ్యక్తిగత రక్షణ చర్యలు**

పిచికారీ సమయంలో పూర్తి బాడీ కవర్ అయ్యే దుస్తులు, చేతి తొడుగులు, ముఖ కవచం ధరించాలి. గాలికి ఎదురుగా పిచికారీ చేయరాదు. మందు కలుపుతున్నప్పుడు చేత్తో కలపకూడదు, కర్ర



లేదా పుల్ల ఉపయోగించాలి. పిచికారీ చేస్తూ పొగ త్రాగడం, నీళ్ల తాగడం, ఆహారం తినడం చేయకూడదులి. పిచికారీ అనంతరం సబ్బుతో చేతులు కడుక్కోవడం, స్నానం చేయడం తప్పనిసరి.

**రైతులు తప్పక గుర్తుంచుకోవాల్సిన అంశాలు**

పాత, గడువు ముగిసిన మందులు వాడరాదు. రెండు మందులు కలపాలంటే అవి కలిసే స్వభావం ఉందో లేదో చెక్ చేయాలి. పిల్లలు, పశువులు మందుల దగ్గరికి రాకుండా జాగ్రత్త పడాలి.

**స్ప్రేయర్ నాజిల్‌ను నోటితో ఊదకూడదు.**



నీటి నాణ్యత పరిశీలించాలి – అధిక ఉప్పుతనం గల నీటిని వాడరాదు. కొన్నిరకాల పురుగుమందులు ఉదాహరణకు ,మోనోక్రోటోఫాస్, ఆక్సిడి మోటాన్, మిథైల్, ఆసిఫేట్ వంటి మందులు అత్యంత విషపూరితం. ఇవి పిచికారీ చేసే సమయంలో గాలి ద్వారా ఊపిరితిత్తుల్లోకి చేరి, నేరుగా మెదడుపై ప్రభావం చూపుతాయి. కొన్నిసార్లు ప్రాథమిక చికిత్సకు కూడా సమయం దొరకక ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. ఇంకా ఇలాంటి మందులు మార్కెట్లో చాలా ఉన్నాయి కాబట్టి ప్రతి రైతు పిచికారి చేసే సమయంలో రక్షణా దుస్తులు తప్పనిసరిగా ధరించాలి." పంటను రక్షించుకోవడం ఎంత అవసరమో, ప్రాణాన్ని రక్షించుకోవడం అంతకంటే ముఖ్యమైంది. ప్రతి రైతుకు పంటతో పాటు, ప్రాణం కూడా విలువైనదే కాబట్టి అవగాహనతో జాగ్రత్తలు పాటిస్తే, పంట దిగుబడి, నాణ్యత, పెంచుకోవడం తో పాటు రైతు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. వీలైతే రైతులు రసాయన ఎరువుల, పురుగు మందుల వాడకం తగ్గించి సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం వైపు మళ్ళితే పుడమికి, రైతుకు, పర్యావరణ ఎంతో మంచిది.

**జి. అజయ్ కుమార్ వ్యవసాయ నిపుణులు**





## ప్రభుత్వ పాఠశాలలో వసతులు కల్పించడమే లక్ష్యం : వేదిరె జితేందర్ రెడ్డి



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** ప్రభుత్వ పాఠశాలలో మెరుగయిన వసతులు కల్పించాలన్నదే వేదిరే పూలమ్మ ఫౌండేషన్ లక్ష్యం అని ఫౌండేషన్ సభ్యులు వేదిరే విజేందర్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 206 మంది విద్యార్థులకు యోగా కరాటే సమయములో ఉపయోగించుకునేందుకు కార్పెట్లు అందజేశారు..విద్యార్థులు చిన్నప్పటి నుండే క్రమ శిక్షణతో ఉంటూ పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో ఎదిగి తల్లితండ్రులకు,చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు..ఇంచార్జీ తహశీల్దార్ నరేష్,ఇంచార్జీ ఎంపిడిఓ విజయభాస్కర్,,ప్రధానోపాధ్యాయులు బిక్షం గౌడ్,సుధాకర్ రెడ్డి, సంకు శంకర్,నాంపల్లి కృష్ణ,గోలి అనిల్,, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మాతృదేవోభవ అనాధాశ్రమానికి ఆర్థిక సాయం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మాతృదేవోభవ అనాధ ఆశ్రమం ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు ఆశ్రమ నిర్మాణానికి, గోమాతల సంరక్షణకై గోశాల నిర్మాణానికి రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం మైసిగండి నివాసులు కొర్ర శ్రీను-సునీత దంపతుల కూతురు సంజన పుట్టినరోజు సందర్భంగా తమవంతు సహాయంగా పదివేల ఆర్థిక సహాయం అందించి భవిష్యత్తులో కూడా తమ వంతు సహాయం ఆశ్రమానికి అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమం ఫౌండర్ గిరి మాట్లాడుతూ ఈ భూదానయజ్ఞం కార్యక్రమంలో భాగంగా మీ పుట్టినరోజులు, పెళ్ళిరోజులు ఇతర కార్యక్రమాలు ఉన్నపుడు ఒక గజం భూమి కోసం పదివేయ్యిల రూపాయల చొప్పున మీకు తోచిన సహాయన్ని అందించగలరని కోరారు.







# దంచికొట్టనున్న వాన..!

ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం బంజారాహిల్స్, ఖైరతాబాద్, మియాపూర్, చందానగర్, రాయదుర్గం, గచ్చిబౌలి, జూబ్లీహిల్స్, కుత్బుల్లాపూర్, దుండిగల్, బాలానగర్, గండిమైసమ్మ, సూరారం, సుచిత్ర, కొంపల్లి, జీడిమెట్ల, అల్వాల్, బొల్లారం, సికింద్రాబాద్, చిలకలగూడ, బోయిన్‌పల్లి, లింగంపల్లి, హైటెకిసిటీ, తిరుమలగిరి, మారేడుపల్లి ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. పలు చోట్ల వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో నగరంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు ఒంటి పూట బడులు ప్రకటించిన సంగతి తెలిసిందే. విద్యార్థులు, వృద్ధులు వర్షాలకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయవద్దు
- అత్యవసర సమయాల్లో డయల్ 100
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని,వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ప్రధానంగా వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రోడ్లు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దనిసూచించారు. పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా చేపల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు వాగులు దాటవద్దని పేర్కొన్నారు. యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111 సమాచారం అందించాలని సూచించారు.ఇప్పటికే చెరువులు వాగుల వద్ద పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు. ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని ఈ దష్ట్యా అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు.

# భాదితులకు భరోసాగా సఖీ కేంద్రాలు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** సఖి కేంద్రాల ద్వారా మహిళల హక్కులపై అవగాహన కల్పించాలని, అన్యాయానికి గురైన బాధితులకు అండగా భరోసా కేంద్రాలు రక్షణ కల్పిస్తాయని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలోని సఖి కేంద్రం, వన్ స్టాప్ సెంటర్, షీ టీమ్, భరోసా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భరోసా, సఖి కేంద్రాలలోని న్యాయ సలహా, మెడికల్, చిన్నారుల, కౌన్సిలింగ్ స్టేట్‌మెంట్ రికార్డింగ్ చేయు గదులను, రిజిస్టర్ రికార్డ్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ ను ఆశ్రయించిన వారి వివరాలను, బాధితులకు అందించిన న్యాయ, వైద్య, వసతి ఇతర సదుపాయాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకొని, సెంటర్ నిర్వాహణ తీరును కలెక్టర్ ఆరా తీశారు. ఇప్పటివరకు 2338 కేసులకు వివిధ రకాల న్యాయ సేవలు అందించినట్లు నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ కి వచ్చే బాధితులకు అన్ని రకాల సేవలు, సౌకర్యాలు సమకూర్చి న్యాయం అందించేలా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళల రక్షణ, సమాజంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సఖి సెంటర్లు దోహదపడు తున్నాయని అన్నారు. హింసకు గురైన మహిళలు, యువతులకు ఒకే చోట వైద్య, పోలీసు, న్యాయ సహాయం అందించడం, కౌన్సెలింగ్ ఇవ్వడం, అవసరమైతే తాత్కాలిక వసతి కల్పించడం సఖి సెంటర్లలో చేస్తున్నామని తెలిపారు. గృహహింస, వరకట్న వేధింపులు, పని చేసే చోట వేధింపులు, లైంగిక వేధింపులు, ఆడపిల్లల అమ్మకం, అక్రమ రవాణా తదితర సమస్యలను ఎదుర్కొనే మహలకు అండగా నిలుస్తున్నాయని అన్నారు. అన్యాయానికి గురైనా మహిళలకు ఏ సమస్య వచ్చినా నేరుగా హెల్ప్ లైన్ 181 ఫోన్ నెంబర్ ను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. అంతేకాకుండా సఖి కేంద్రానికి హఠాత్తుగా వివిధ కారణాలచే ఇంటి నుంచి బయటకు వచ్చిన బాధిత స్త్రీల కోసం తాత్కాలిక వసతి, అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు వారి తరుపున కేసుల నమోదు, ఎఫ్ఐఆర్ చేయించడం లాంటి సేవలు బాధిత మహిళలకు అందిస్తున్నారని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఆర్. అరుణ, కో-ఆర్డినేటర్ జి. రాజకుమారి, లీగల్ కౌన్సిలర్ ఇ. అంజని, టి. శ్రావణి, కె. సరిత, యం. సుమలత, యం. పుష్పలత, యన్. నవీన్ కుమార్, సిబ్బంది, అధికారులు తదితరులు ఉన్నారు.

# పూల్ బాగ్ కాలనీ లో అంతర్గత వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

**బాలానగర్, ఆగస్ట్ 13 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడ పరిధిలోని పూల్ బాగ్ కాలనీ లో పెండింగ్ లో ఉన్న అంతర్గత వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమళ్ల ఆశ, వర్క్ ఇన్స్పెక్టర్ రాములు తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పంజా రాంచందర్ ముదిరాజ్, మహ్మద్ ఖాజా, మల్లారెడ్డి, కాలనీ అధ్యక్షులు పసునూరి సభాపతి రెడ్డి, పూల్ బాగ్ కాలనీ అసోసియేషన్ సభ్యులు ఎం. పెంటయ్య, దొంతిరి సోమిరెడ్డి, పాండు, నాగేశ్వర్ రావు, బీఎన్ రావు, బి. సుధాకర్, త్రికోటేశ్వర్ రావు, ఉమా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# రవికుమార్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, ఆగస్ట్ 13 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో నివాసముండే రవికుమార్, లక్ష్మి దంపతుల 33 వ సంవత్సర వివాహ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ జనంపల్లి పురంధర్ రెడ్డి ఈ వివాహ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మిత్రుడు రవికుమార్, లక్ష్మి దంపతులకు పూల బొకే అందించి, శాలువాతో సత్కరించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ నిండా నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తూ రవికుమార్ దంపతులకు అధ్యక్షులు పురందరరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాజు, జి ప్రసాద్, తాండవ కృష్ణ, హనుమంతు చౌదరి, కుమార్ నాగేశ్వరరావు, సూర్యనారాయణ, మోహన్ రావు, లక్ష్మణ్, ప్రదీప్, రమేష్, వేణు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# క్షయ వ్యాధిగ్రస్తులకు పోషణ కిట్ల పంపిణి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కల్వకుర్తిలో బుధవారం క్షయ వ్యాధి గ్రస్తులకు నాట్కో స్వచంద సంస్థ సహకారంతో ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ భీమా చేతుల మీదుగా పోషణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. వంద రోజుల టీబీ ముక్త భారత కార్యక్రమంలో భాగంగా పోషణ కిట్లను పంపిణి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి డిప్యూటీ డిఎంహెచ్వో భీమా నాయక్, నాట్కో సిబ్బంది డాక్టర్ రమణ రెడ్డి, మదన్ కుమార్, క్లస్టర్ సి హెచ్ ఓ శ్రీనివాస్, డిపిఎంఓ చంద్ర శేఖర్ ఆజాద్, డి ఈ ఓ సత్యనారాయణ, ఎస్ టి ఎస్ గౌరి కుమార్, పర్యవేక్షలు శ్రీనివాస్, వెంకట్ రాములు, బాలాజీ సింగ్, హెల్త్ అసిస్టెంట్లు రాంచంద్ర రెడ్డి, చంద్ర శేఖర్, మోహన్, గోవర్ధన్ పారామెడికల్ సిబ్బంది, ఆశ కార్యకర్తలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో ఘనంగా తిరంగా ర్యాలీ

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలో బుధవారం బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబీదేవ్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా తిరంగార్యాలీ కన్వీనర్ ధన్నోజు నరేష్ చారి అధ్యక్షతన ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశంలోని భారతీయులందరినీ కులమతాలకు, అతీతంగా ఒకే తాటిపై నిలబడేలా సంకల్పం చేశారు. భారతదేశంలోని ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని, ప్రతి భారతీయుడు భారతదేశ ఔన్నత్యాన్ని, గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు తెలియజేయాలని స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కోరారు. మన దేశ గొప్పతనం, సార్వ భౌమత్వం, పటిష్టత అందరూ కూడా మరొక్కసారి తెలుసుకోవాలని అలాగే దేశ ప్రజలందరూ సంఘటితంగా ఐక్యంగా ఉన్నప్పుడే భారతదేశం ప్రపంచంలో విశ్వ గురువుగా నిలుస్తుందని అన్నారు. దేశమంటే మట్టి కాదు.. దేశమంటే మనుషులు అని ఒక నినాదం ప్రతి భారతీయుని లోపల వచ్చినప్పుడే ఈ దేశం సుసంపన్నం అవుతుందని చెప్పారు. దేశానికి రక్షణగా ఉంటున్న సైనికులకు ఈ దేశానికి వెన్నెముక ఉంటున్న రక్షణ శాఖకు, రైతన్నలకు మనమందరం కూడా వెన్నంటే ఉండాలని పిలుపునిచ్చారు. భారతీయులంతా ఒక్కటే తాటిపై ఉంటూ మన దేశానికి అండగా ఉండాలని ఎలాంటి ఆపద వచ్చిన దేశంలోని ప్రతి పౌరుడు కూడా స్పందించాలి, నేటి యువతరం అంతా దేశానికి సేవ చేయడంలో ముందు వరుసలో ఉండాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, సూర్య కృష్ణ గౌడ్, నీరుకంటి రాఘవేందర్ గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి, బోడ నర్సింహా, పాలకూర్ల రవిగౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద, కొల్లూరి శ్రీధర్, అభిగౌడ్, నరేష్ గౌడ్, నాపశివ, శివాజీ, లక్ష్మి నరసింహ, వాకిటి శ్రీకాంత్, ఏబీవీపీ నాయకులు ప్రశాంత్ యాదవ్, కాలేజీ విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు కార్యాకర్తలు నాయకులు పాల్గొన్నారు.





## కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ ను కలిసిన మహాదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్, ప్రతినిధి:** జయశంకర్ జిల్లా కాటారం మండల కేంద్రంలో బుధవారం కాటారం మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన పంతకాని తిరుమల-సమ్మయ్య లను మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.

## జిల్లా ప్రధాన ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ

- ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్లే వర్షపు నీరు ఎమ్మెల్యే
- త్వరలోనే ఆసుపత్రి ఆవరణలో గార్డెనింగ్ పనులు చేపట్టి సుందరంగా తీర్చిదిద్దుతామని రోగులకు హామీ

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** జిల్లా ప్రధాన ఆసుపత్రిలోని పలు వార్డులలోకి వరద నీరు చేరి రోగులు ఇబ్బంది పడిన ఘటనపై బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి జిల్లా ప్రధాన ఆసుపత్రిని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. వైద్య ఆరోగ్య శాఖ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్లే వర్షపు నీరు వార్డులకు చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రి పై అంతస్తు నిర్మాణం జరుగుతున్న క్రమంలో ఇంజనీరింగ్ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా నిర్మాణం చేపట్టడం వలన వరద నీరు ఆసుపత్రి లోని వార్డులలో చేరడం జరిగిందని వెంటనే ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు వహించాలని హెచ్చరించారు. అంతే కాకుండా గత ప్రభుత్వం హయాంలో ఆసుపత్రి నిర్మాణం జరిగిందని అప్పుడు ఆసుపత్రి నిర్మాణం తక్కువ ఎత్తులో నిర్మించడం, సరైన జాగ్రత్తలు తీసుకోకుండా సి.సీ నిర్మాణం చేపట్టారని అందువల్ల వరద నీరు ఆసుపత్రి ఆవరణలో చేరుతుందని తెలిపారు. త్వరలోనే ఆసుపత్రి ఆవరణలో గార్డెనింగ్ పనులు చేపట్టి సుందరంగా తీర్చిదిద్దుతామని రోగులు ఎవరు ఆందోళన చెందే అవసరం లేదని అన్నారు. ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిన్ టెన్డెంట్ రాజేంద్ర ప్రసాద్, ఆర్.ఎం.ఓ దివ్య, టిజిఎంఐడిసిఏ.ఈ రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం జిల్లాలో శాంతిభద్రతలు క్షీణించాయి

- ఖమ్మం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది
- ముగ్గురు మంత్రులున్న జిల్లాలో ఇంత దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయి




**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** ఖమ్మం జిల్లాలో శాంతిభద్రతలు క్షీణించాయి. ఖమ్మం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆరోపించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు నివాసం ఉండే ఏరియాలోనే దొంగలు మారణాయుధాలతో తిరుగుతున్నారు. ముగ్గురు మంత్రులు ఉన్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సత్తుపల్లి ఖమ్మంలో దొంగతనాలతో జనం భయపడుతున్నారు. ఖమ్మం జిల్లాలో ప్రజలు భయంతో జీవిస్తున్నారు. ఖమ్మం జిల్లా లో గంజాయి పై తక్షణ ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఉందని గంజాయి అమ్మకాలు వాడకం విపరీతంగా పెరిగింది. గంజా మత్తులు దాడులు ప్రతిదాడులు చేసుకుంటున్నారు. జిల్లా పోలీసు వ్యవస్థను కేవలం ముగ్గురు మంత్రుల ప్రోటోకాల్ డ్యూటీలకు మాత్రమే పరిమితమైందని ఆరోపించారు. నాకాబంధీ లేదు. కార్డెన్ సెర్చ్ నిర్వహించడం లేదు. సీసీ కెమెరాలు పని చేయడం లేదు. ఒక్కొక్క పోలీసు స్టేషన్ నుంచి ముప్పై నలభై లక్షలు మంత్రుల పర్యటనలకు డిజిల్ ఖర్చు అవుతోందని పోలీసులు వాపోతున్నారు. పోలీసు లు జిల్లా అధికారులు మంత్రుల సేవలో ఉండి కుటుంబాలకు కూడా దూరం అవుతున్నారు. మంత్రుల మాదిరిగానే భార్య పిల్లలతో కుటుంబంతో ప్రశాంతంగా గడిపే పరిస్థితి జిల్లా అధికారుల కు కూడా కల్పించటం లేదని అన్నారు. ఖమ్మం జిల్లాలో గతంలో ఎప్పుడు లేని విధంగా శాంతి భద్రతలు ప్రమాదంలో పడి ప్రజల ఆస్తులకు ప్రాణాలకు మానాలకు భంగం కలిగే రోజులు వచ్చాయని మండిపడ్డారు. ఉద్యమాల ఖిల్లా అని చెప్పుకున్నటువంటి ఖమ్మం జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్నారు. జిల్లా ముగ్గురు మంత్రులు కూడా సిగ్గుతోనే తలవంచుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని ప్రజలు భయంతో జీవిస్తున్నారు. ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి. భార్య భర్త స్వేచ్ఛగా షాపింగ్ కి వెళ్లే పరిస్థితి లేదు ఏ దొంగ వచ్చి మెడలో మంగళసూత్రాలు లాక్కెల్తారో అని భయం తో బిక్కుబిక్కుమంటూ ఉన్న దారుణమైన పరిస్థితి తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ మంత్రులుండి ఏం లాభం ముగ్గురు మంత్రులున్న జిల్లాలో ఇంత దారుణమైన పరిస్థితులంటే ఎలా..? అంటూ ప్రశ్నించారు. మొన్న సత్తుపల్లిలో సింగరేణి ఎంప్లాయిస్ క్వార్టర్స్ లో దోపిడీ, నిన్న ఖమ్మం బొమ్మరిల్లు అపార్ట్మెంట్స్ లో కూడా వారి జీవితాంతం సంపాదించుకున్నటువంటి ఆ సంపాదనని దొంగలు దోచుకుపోయారని గుర్తు చేశారు. గోపాలపురంలో గంజాయి ఆగడాలు దాడుల పట్ల తాతా మధుసూదన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఏకంగా మంత్రులు నివాసం ఉంటున్న కాలనీల్లోనే దొంగలు మారణాయుధాలు పట్టుకొని తిరుగుతున్న సీసీ ఫుటేజ్ వైరల్ గా మారిందని ప్రజలంతా దొంగల స్వైర విహారాన్ని సెల్ఫోన్లలో వీక్షిస్తున్నారని తెలిపారు. దొంగతనాలే కాదు ఈ జిల్లాలో గంజాయి వ్యాపారం అనేది మూడు పువ్వులు,ఆరుకాయలుగా వెలసిల్లుతోందని, ఖమ్మం గోపాలపురం రోడ్లమీద గంజాయి తీసుకున్న పోకిరి వెధవలు కత్తులు పట్టుకొని స్వైర విహారం చేస్తున్నారని మీడియా దృష్టికి తీసుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో ఉన్న హెూటల్స్ లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిపోయి – పేకాట గంజాయి మందు కేంద్రాలుగా మారాయని తెలిపారు. ఇన్నీ బార్లు వైన్సు రెస్టారెంట్లు ఉండగా హెూటళ్లలతో తాగాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. పోలీసు వ్యవస్థను పూర్తిగా మంత్రుల ప్రోటోకాల్ డ్యూటీలకే వాడుతూ, వారిని వారి ఉద్యోగ భాధ్యతలు నిర్వర్తించడానికి సమయం లేని పరిస్థితి తీసుకొచ్చారని తాతా మధుసూదన్ ఘాటుగా స్పందించారు. మంత్రులు అత్యంత దారుణమైన భాషను ఉపయోగిస్తున్నారని ఉద్యోగులు వారి ఆవేదన వెళ్లగక్కుతున్నారని కొందరు ఉద్యోగులు పోలీసు అధికారులు తమకు మొర పెట్టుకున్నారని తాతా మధుసూదన్ తెలిపారు. మీ హంగు ఆర్భాటాలకు ఉద్యోగస్తులని బలి చేయొద్దని డిమాండ్ చేశారు. ఉద్యోగ సంఘాల నాయకులు కూడా ఈరోజు మాట్లాడలేని పరిస్థితులలో ఉన్నారని ఉద్యోగుల పట్ల పాశవికంగా వ్యవహరించవద్దని మంత్రులకు హితవు పిలికారు. ఈ జిల్లా ప్రజల యొక్క హక్కుల్ని స్వేచ్చని కాపాడటం కోసం మిమ్మల్ని ఎన్నుకున్నారు. ఈ జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షించాలని ప్రజలకు ఒక భరోసా ఇవ్వాలని తాతా మధుసూదన్ డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్లు కూడా ఇవ్వాళ సెటిల్మెంట్లకు అడ్డాగా మారిపోయన్నారు. రియల్ ఎస్టేట్ పంచాయితీలు సెటిల్మెంట్లలో కూడా కొంతమంది పోలీసు అధికారులు కూడా తలదూరుస్తున్నారు. ప్రజలు తిరగబడక ముందే వారిపై చర్య తీసుకోవాలని కోరారు. ప్రజలకు జవాబుదారిగా ఉండాల్సిన వాళ్లు కూడా దోపిడిలలో పాత్ర పోషిస్తున్నారు. కాబట్టి వీటి మీద తక్షణం చర్య తీసుకోవాలి. జిల్లా అధికారులు కచ్చితంగా దీని మీద స్పందించాలి ఈ జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు కూడా బాధ్యత తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య కార్పొరేటర్ బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్ మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్ ఉద్యమకారులు %ఽ% నాయకులు బొమ్మెర రామ్మూర్తి ఉప్పల వెంకటరమణ బిచ్చాల తిరుమలరావు పగడాల నరేందర్ లింగనబోయిన సతీష్ నాయకులు బలుసు మురళీకృష్ణ మహమ్మద్ రఫీ చీకటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

- నవాబ్ పేట్ ఏఎంసీ డైరెక్టర్ కందాడ నర్సింహా రెడ్డి.



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో నవాబ్ పేట్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నవాబ్ పేట్ ఏఎంసీ డైరెక్టర్ కందాడ నర్సింహా రెడ్డి అన్నారు. బుధవారం ఆయన క్రైమ్ మిర్రర్ దినపత్రికతో మాట్లాడుతూ సాధారణకంటే ఎకువ వర్షాలు కురుస్తున్నందున వాతావరణశాఖ హెచ్చరికల మేరకు మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. మండలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,వంకలు ప్రజలు ముఖ్యంగా యువకులు దాటే ప్రయత్నం చేయవద్దని తెలియజేశారు. గ్రామాలలో పాత ఇండ్లు,గుడిశలలో, శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కూడా అలాంటి ఇండ్లలో ఉండే వారిని ముందుగా గుర్తించి సురక్షితమైన చోటుకు తరలించాలని విజ్ఞప్తి చేస్తునమని అన్నారు. భారీ వర్షాలు కురుస్తునందున అత్యవసరం ఉంటే తప్పా రైతులు,ప్రజలు, వాహనదారులు బయటికి రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.



## మొగుదాల వారి వివాహ వేడుకలు పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపూరం, ఆగష్టు 13(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరం మండల కేంద్రం మొగుదాల శంకరయ్య గౌడ్- అండాలు దంపతుల కుమారుడు భాను ప్రకాష్ గౌడ్- మనిషా దంపతుల వివాహం కర్నాటి గార్డెన్స్ వనస్థలిపురంలో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ మొగుదాల సత్యయ్య గౌడ్, ఈనాడు రిపోర్టర్ కొండ శ్రీను గౌడ్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ వెంకటేష్, గునిగంట రాజు గౌడ్, ఆంధ్రప్రభ రిపోర్టర్ కొండ శ్రీకాంత్ గౌడ్, మొగుదాల ప్రదీప్ గౌడ్ ఉప్పల నాగరాజు, మారగోని శంకర్ గౌడ్, పల్లె ఆనంద్ గౌడ్, సికిల మెట్ల శివప్రసాద్, గంట రాజు తదితరులు పాల్గొన్నారు

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు చంద్రారెడ్డి**

**కూకట్ పల్లి, ఆగస్ట్ 13 (క్రైమ్ మిర్రర్) :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజల అప్రమత్తంగా ఉండాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. వర్షాల కారణంగా బస్తీలోని పలు ప్రాంతాల్లో ఇసుక చెత్తాచెదారం రోడ్లపై చేరి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన చంద్రారెడ్డి జిహెచ్ఎంసి అధికారులకు సమాచారం అందించారు. ఈ సందర్భంగా బుధవారం జిహెచ్ఎంసి సిబ్బంది ఆయా ప్రాంతాల్లో చేరుకుని రోడ్లపై ఉన్న చెత్తాచెదారాన్ని, ఇసుక, మట్టిని ఇతర వ్యర్థాలను తొలగించారు. పనులను పరిశీలించిన చంద్ర రెడ్డి మాట్లాడుతూ అత్యవసరం అయితే తప్ప వర్షాల్లో బయట తిరుగవద్దన్నారు. వర్షాలతో కలిగే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సానిటేషన్ సూపర్వైజర్ రాములు, నేతలు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పేద యువకుడి ప్రాణ రక్షణకు దాతల సాయం – మానవ సేవే మాధవ సేవా ముందడుగు



- **"ఒక్కరి ప్రాణం కాపాడితే, అది గొప్ప పుణ్యం"**
  **- మధు చికిత్సకు దాతల సహకారం**
- **70 వేల బకాయి వల్ల ఆగిన చికిత్స**
  **-మధు రక్షణకు దాతల దానం అవసరం**

**గండిపేట్ : క్రైమ్ మిర్రర్ :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిది లోని శివరాంపల్లి ప్రాంతానికి చెందిన గిద్దయ్య, నాగమ్మల కుమారుడు మధు (28) నాగర్‌కర్నూల్‌లోని ఒక ఆయిల్ మిల్లులో పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొన్ని రోజుల క్రితం పని ముగించుకొని ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. మొదట హైదరాబాద్ ఈఎస్ఐ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్స పొందిన ఆయన, పరిస్థితి విషమించడంతో ప్రస్తుతం పంజాగుట్టలోని సువిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మధు పేద కుటుంబానికి చెందినవాడు. తండ్రి అనారోగ్యంతో ఉండి పని చేయలేక పోతుండగా, తల్లి కూలి పనులు చేసి జీవనం సాగిస్తోంది. ఇప్పటికే



చికిత్స కోసం కుటుంబం 40 గజాల స్థలాన్ని అమ్మి రూ. 12 లక్షలు ఖర్చు చేసింది. అయితే ఇంకా రూ. 70 వేల బకాయి కారణంగా చికిత్స కొనసాగించడం కష్టమైంది. ఈ విషయం రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని "మానవ సేవే మాధవ సేవా" ప్రతినిధుల దృష్టికి రావడంతో, వారు బుధవారం మధు కుటుంబానికి రూ. 8,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఏర్వ కుమారస్వామి నేత, కొంపల్లి జగదీష్ నేత, గోంత్యాల శ్రీనివాస్, సంతోష్ కుమార్, దినేష్, మంజుల, అనిత, జి. నాగమణి, గాయత్రి, ఎం. హేమలత తమవంతు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మెన్ ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ, మధు చాలా చిన్న వయసులోనే ఆర్థిక ఇబ్బందులు, ప్రమాదం రెండింటినీ ఎదుర్కొంటున్నాడు. సమయానికి సాయం అందితే ప్రాణం రక్షించవచ్చు. ఒక్కరి నిరుపేద ప్రాణం కాపాడితే, అది జీవితంలో గొప్ప పుణ్యం అవుతుంది అని తెలిపారు. అలాగే, మనసున్న దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. సహాయం చేయదలచిన వారు 6303437575 నంబర్‌కి గూగుల్ పే / ఫోన్ పేద్వారా సొమ్మును పంపవచ్చు. మధు ప్రాణ రక్షణలో మీరు కూడా భాగస్వాములు అవ్వండి. మీ సహాయం ఈ కుటుంబానికి కొత్త ఆశను ఇస్తుందన్ని వారు అన్నారు.

# బివిఆర్ఐటి లో ఘనంగా జాతీయ లైబ్రేరియన్ల దినోత్సవం

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 13:** నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని బి.వి.రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో బుధవారం జాతీయ లైబ్రేరియన్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతదేశ గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ (1892%-%1972) జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె. లక్ష్మి ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్. కె. లక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ.. పద్మశ్రీ పురస్కార గ్రహీత, డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ ను దార్శనిక లైబ్రేరియన్, గణిత శాస్త్రవేత్త, విద్యావేత్తగా కొనియాడారు. లైబ్రరీ సైన్స్ యొక్క ఐదు నియమాలు మరియు కోలన్ వర్గీకరణ వ్యవస్థను రూపొందించిన ఆయన కృషిని ప్రశంసించారు. ఈ వ్యవస్థ భారతదేశంలో గ్రంథాలయాల అభివృద్ధికి, ఆధునీకరణకు ఎంతగానో దోహదపడిందని తెలిపారు. విద్యార్థులు మంచి పుస్తకాలు, జర్నల్స్ చదవడం ద్వారా మంచి విద్య, ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని, ఎంచుకున్న రంగాలలో రాణించడానికి పుస్తక పఠనం అత్యవసరమని నొక్కి చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మారడానికి నిరంతర పఠనం అవసరమని వివరించారు. లైబ్రరీలు విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడతాయని, బివిఆర్ఐటి కళాశాలలో మంచి గ్రంథపాలకులు ఉన్నారని, వారి సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పఠన అలవాట్లను ప్రోత్సహించడం, జ్ఞానాన్ని కాపాడుకోవడం, పరిశోధన, సాంస్కృతిక అభివృద్ధికి లైబ్రేరియన్ల సహకారం అమూల్యమైనదని అన్నారు. "మతములన్నియు మాసిపోవును జ్ఞాన మొక్కటి నిలిచి వెలుగును"గురజాడ కవి అన్న చందంగా, "చిరిగిన చొక్క నైనా తోడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో" అని కందుకూరి



వంటి మాటలను స్మరించుకున్నారు. అనంతరం సివిల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ ఎస్.కృష్ణారావు మాట్లాడుతూ.. విద్యార్థులు స్టాండర్డ్ పుస్తకాలు చదవడం ద్వారా మంచి జ్ఞానం పొందవచ్చని చెప్పారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్.సంజీవ రెడ్డి మాట్లాడుతూ.. పద్మభూషణ్ బి.వి. రాజు, పద్మశ్రీ ఎస్.ఆర్. రంగనాథన్ ఇద్దరూ బెనారస్ విశ్వవిద్యాలయంలో సంబంధం ఉన్నవారని, వారి స్ఫూర్తిని విద్యార్థులు తీసుకోవాలని ప్రోత్సహించారు. కళాశాల లైబ్రేరియన్‌డాక్టర్ ఏ. మల్లికార్జున మాట్లాడుతూ.. కళాశాల లైబ్రరీలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను, లైబ్రరీ యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ సభ్యులు, వివిధ విభాగాల అధిపతులు, డీన్స్, లైబ్రరీ సిబ్బంది బి.కుమారస్వామి, ఏ.శ్రీవాణి, బి.మహేంద్ర, రవినాయక్, ఎస్.రాజు, బోధనేతర సిబ్బంది. ఇంకా ఈ కార్యక్రమం కళాశాల మేనేజర్ శ్రీ బి. బాపిరాజు, సురేష్, ఏఓ ల పర్యవేక్షణలో జరిగింది.

# నాయి దొర డీజే సాంగ్ పోస్టర్ ను రిలీజ్ చేసిన రగుడంపల్లి...

- నాయిదొరో డీజే ఫుల్ సాంగ్ గురువారం రోజు యూట్యూబ్ లో రిలీజ్.....
- స్పార్ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ లో వస్తున్న ఫోక్ సాంగ్స్ చాలా బాగుంటాయి...
- మునిసి అంజిబాబు నటించిన నాయి దొర డీజే పాటను వీక్షించి ఆశీర్వదించండి...
- వెంకటయ్య రగుడంపల్లి.. రైటర్ ,సింగర్ ,యూట్యూబర్..

**దేవరకొండ టౌన్ ఆగస్టు 13 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ పట్టణంలో బుధవారం రోజు స్పార్ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ ప్రొడ్యూసర్ మునిసి యశ్వంత్ లక్ష్మణ ఆధ్వర్యంలో నాయి దొర డీజే రీమిక్స్ సాంగ్ పోస్టర్ ను రైటర్ సింగర్ యూట్యూబర్ వెంకటయ్య రగుడంపల్లి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్పార్ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ లో ఫోక్ యాక్టర్ మునిసి అంజిబాబు నటించిన పాటలు ప్రేక్షకులందరిని, వీక్షకులందరిని బాగా అలరిస్తున్నాయని , అలాగే మునిసి అంజిబాబు నాకు మంచి మిత్రుడు అని ఆయన ఎంతో శ్రమించి పాటల కోసం కష్టపడుతూ పాటలను దేవరకొండ ప్రాంతం కోసం దేవరకొండ పరిసర ప్రాంతాలలో ఉన్న లొకేషన్ లను చూపించడానికి ప్రయత్నిస్తున్న మునిసి అంజి బాబుకు అభినందనందనలు.. అలాగే ఈ నాయి దొర డీజే పాట అందరినీ అలరించి విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.



మునిసి అంజిబాబు ముందు ముందు ఇంకా ఎన్నో పాటలను, సమాజానికి ఉపయోగపడే షార్ట్ ఫిలిమ్స్ లాంటివి చేసి మంచి పేరు ప్రఖ్యాతలు అందుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో స్పార్ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ నిర్మాత మునిసి యశ్వంత్ లక్ష్మణ, గద్దల పౌల్ రాజ్ , మునిసి అంజన్ కుమార్ నీలగిరి వార్త రిపోర్టర్, నేనావత్ స్వామి నాయక్ చందంపేట క్రైమ్ మిర్రర్ రిపోర్టర్, బూషరాజు రాములు, బురక ప్రభు, పొట్ట లవన్ తదితరులు పాల్గొన్నారు..

# పదవి ఉన్నా లేకున్నా ప్రజల కోసం పని చేసే నాయకుడు ఆనంద్ కుమార్

- ఇప్పటివరకు వార్డు మెంబర్ కానీ వ్యక్తి చైర్మన్ అభ్యర్థినా...?
- ఆనంద్ కుమార్ ని విమర్శించే స్థాయి బిజెపి నాయకులకు లేదు
- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** పదవి ఉన్నా లేకున్నా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్న ఏకైక వ్యక్తి, నాయకుడు ఆనంద్ కుమార్ అని.. అలాంటి వ్యక్తిని విమర్శించే స్థాయి బిజెపి నాయకులకు లేదని కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కొంతమంది పట్టణ బీజేపీ నాయకులు పనిగట్టుకుని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేయడాన్ని ఖండించిన కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పై విమర్శలు చేశారు. దీనిని ఖండిస్తూ బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నడు ప్రజా సమస్యలపై పోరాడిన దాఖలాలు లేవు కానీ, ప్రజల కోసం నిరంతరం శ్రమించే బృంగి ఆనంద్ కుమార్ ని విమర్శించే స్థాయి మీకు ఉందా అని ప్రశ్నించారు. చావు బతుకుల మధ్యలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో కొంతమంది బీజేపీ నాయకులను ఆదుకున్న వారిపైన మాట్లాడడం ఎంతవరకు కరెక్ట్ అని అన్నారు. కల్వకుర్తి పట్టణ ప్రజలు గుర్తుపట్టని వ్యక్తి బిజెపి పార్టీలో చైర్మన్ అభ్యర్థి అని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. డబ్బులు ఉంటే చాలా.. ప్రజల సమస్యలు ఏనాడైనా



పట్టించుకున్నావా? వార్డు మెంబర్ కూడా కానీ నువ్వు ఆనంద్ కుమార్ ని విమర్శిస్తావా అని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వచ్చే ఎన్నికలలో మీరు ఎక్కడ పోటీ చేస్తారో చెప్పాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో 7 మంది కౌన్సిలర్లు గెలవడం జరిగిందని, మీకు ఒక సీటు వచ్చిన విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను కేటాయించిన విషయంలో పార్టీలకతీతంగా బిజెపి నాయకులకు కూడా చోటు కల్పించామని అలాంటి వ్యక్తి పైన మీరు మాట్లాడే హక్కు లేదని మరోసారి ఇలాంటివి పునరావృతం అయితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, పుస్తకాల రాహుల్, వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎజాస్, గోరేటి శ్రీనివాసులు, మబ్బు రామ రాజు, చిన్న, రవి, చిత్తారి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేష్మ, రెహానా, జమ్ముల శ్రీకాంత్, సంతు యాదవ్, శ్యామ్ సుందర్ రెడ్డి, సోఫి, ఆరిఫ్, దాస్య నాయక్, తదితరులు ఉన్నారు.

# వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....

- చండూర్ కమిషనర్ ఎల్. మల్లేశం

**చండూరు, క్రైమ్ మిర్రర్:** 3రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చండూరు కమిషనర్ ఎల్. మల్లేశం తెలిపారు. తమ సిబ్బందితో వరద సహాయక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. వరదతో ఇక్కట్లు పడిన, ఇతర ఏ ఇబ్బంది ఏర్పడిన తమ సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు. సాయం కోసం 9010010597 ఫోన్ చేయాలని సూచించారు. శిథిలావస్థ ఇళ్లలో ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలన్నారు, విద్యుత్ తీగల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.






# నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

**సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు.13(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా: జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభమైంది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కరంతోట్ శ్రీనివాస్ నాయక్ ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండేలా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఈ కార్యాలయం కేంద్రంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని జీవికే ఈఎంఆర్ ఐ 108 అంబులెన్స్ ను నాగర్ కర్నూలు జిల్లా మేనేజర్ శ్రీను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అంబులెన్స్ లోని వైద్య పరికరాలు, మందులు వాటి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మేనేజర్ శీను మాట్లాడుతూ.. అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు. ప్రమాదంలో ఉన్న బాధితులకు తక్షణం మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు. ఏదైనా పరికరాలు పని చేయకపోతే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అంబులెన్స్ లో ఉండేటట్లు సరిచూసుకోవాలని చెప్పారు. కేసు వచ్చిన తక్షణమే 108 అంబులెన్సులు సంబంధిత ప్రదేశానికి చేరుకొని క్షతగాత్రులను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. అంబులెన్స్ సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలని నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ శ్రీనివాస్, పైలట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పిట్లం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా వెంకట్రావు



**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బుధవారం వెంకట్రావు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ రాజును కామారెడ్డి ఏఆర్ హెడ్ క్వార్టర్స్ కు అటాచ్ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐకి పోలీస్ స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నివారణకు కృషి చేస్తానని అన్నారు.

## భరత్ నగర్ లో కుంగిన రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టండి

- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, ఆగస్ట్ 13 (క్రైమ్ మిర్రర్):** ఇటీవల పడ్డ భారీ వర్షాల కారణంగా భరత్ నగర్ లో కుంగిపోయిన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అధికారులు సూచించారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ భరత్ నగర్ కాలనీలో జలమండలి ట్రాన్స్ మిషన్ శాఖ వారు వాటర్ లైన్ పెద్ద లైన్ వేసే పనిలో భాగంగా రోడ్డును తవ్వారు. ఈ మేరక రోడ్డు పూడ్చే పనులు నాణ్యతతో వేయకపోవడం వల్ల మంగళవారం లోడుతో ఉన్న లారీలు రావడంతో రోడ్డు మధ్యలో వర్షం కారణంగా దిగబడి పోయిందన్నారు. ఈ సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ నాయకులు కార్పొరేటర్ పండాల్ సతీష్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ పర్యటనలో జీఎం రాజశేఖర్, మేనేజర్ వివేక్ లతో చర్చించి రానున్న వినాయక చవితి సందర్భంగా పెద్ద ట్రక్కులు, లారీలు వినాయక నిమజ్జనానికి ఊరేగింపుతో వెళ్తాయి. కాబట్టి మళ్లీ రోడ్డు కుంగిపోయే పరిస్థితి రాకుండా రోడ్డును పరీక్షించి సరిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, పవన్ రెడ్డి, సురేష్ నాయుడు, సుదర్శన్ రెడ్డి, ఉమావతి గౌడ్, జ్యోతి గౌడ్, విజయ్ కుమార్, సోమయ్య, సాంబశివారెడ్డి, పుత్లి బేగం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మాత పోచమ్మ బోనాలకు హాజరైన ఉప్పల వెంకటేష్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** పట్టణంలోని శ్రీమాతా పోచమ్మ విగ్రహ ప్రతిష్ట.. బోనాల కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్వకుర్తి పట్టణంలో శ్రీమాతా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషకర విషయమని అన్నారు. పోచమ్మ తల్లి కరుణతో కల్వకుర్తి ప్రాంత ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భావాండ్ల మధు, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి నరసింహ, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, మాజీ కౌన్సిలర్లు నూనె యాదమ్మ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మకొండ రాజు, తాళ్ల సురేష్ గౌడ్, రవి నాయక్, యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 13 (క్రైమ్ మిర్రర్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్య నగర్ ఫేజ్ 3 కాలనీ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు కొరకు స్థలం పరిశీలింపు నిమిత్తం జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులతో కలసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు, ఎమ్మెల్యే సహకారంతో ఓపెన్ జిమ్ శాంక్షన్ అయిన సందర్భంగా జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కాలనీ అసోసియేషన్, కాలనీ వాసులతో కలసి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసే స్థలం పరిశీలించారు. ఈ మేరకు పనులను వెంటనే మొదలుపెట్టేలా చూడాలని తెలిపారు. అలానే పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు, దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యమని పేర్కొన్నారు. అలానే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీజ్ చేసిన 142 కేజీల గంజాయి నిర్వీర్యం.

- జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధ్వర్యంలో ప్రభుత్వ, కోర్టు ఉత్తర్వులు.
- పర్యావరణ రక్షణ, ప్రజా ఆరోగ్యానికి హాని కలగకుండా జాగ్రత్తలు.
- యాదాద్రి జిల్లా తోక్కాపూర్ గ్రామంలో రోమా ఇండస్ట్రీస్ లో అత్యాధునిక సాధనంతో బూడిద.
- కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట.



**సూర్యపేట(క్రైమ్ మిర్రర్):** 15 కేసులలో స్వాధీనం చేసుకున్న 142 కేజీల గంజాయిని ప్రభుత్వం, కోర్టు ఉత్తర్వుల మేరకు, జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధ్వర్యంలో, బుధవారం యాదాద్రి జిల్లాలోని, తోక్కాపూర్ గ్రామంలో గల రోమా ఇండస్ట్రీస్ నందు యాజమాన్యం, సిబ్బంది సహాయంతో, ప్రభుత్వ సాక్షుల సమక్షంలో గంజాయిని పోలీసులు నిర్వీర్యం చేశారు. ఈ సందర్భంగా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్, జిల్లా ఎస్పి నరసింహ మాట్లాడుడుతూ, పర్యావరణానికి, ప్రజా జీవనానికి ఎలాంటి హానీ కలగకుండా జాగ్రత్తలు తీసుకొని, గంజాయిని బూడిద చేసినట్లు తెలిపారు. డ్రగ్స్ నివారణ అందరి సామాజిక బాధ్యతని, డ్రగ్స్, గంజాయి వినియోగించడం వల్ల యువత భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. డ్రగ్స్ రవాణా, వినియోగం నేరమన్నారు. గంజాయి నివారణలో జిల్లా పోలీసుల కృషి చేస్తుందన్నారు. డ్రగ్స్ అమ్మకం, రవాణా, వినియోగానికి సంభందించి పోలీసులకు డయల్ 100కు సమాచారం ఇవ్వాలని, అది ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. డగ్స్, గంజాయి వియోగించే వారిని, వ్యాపారం చేసే వారిని గుర్తించి, కౌన్సిలింగ్ ఇస్తున్నామని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లల అలవాట్లను గమనిస్తూ, చెడువ్యసనాలకు లోనవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ సభ్యులు సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్న కుమార్, కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, జిల్లా క్రైమ్ రికార్డ్ బ్యూరో ఇన్స్పెక్టర్ హరిబాబూ, సిబ్బంది ఉన్నారు.

# అందని ఉపాధి కూలీల వేతనాలు

**4నెలలైన ఎదురుచూపులే**



**నూతనకల్(క్రైమ్ మిర్రర్) :** మండలంలో ఉపాధి హామీ కూలీలు చేసిన పనికి నాలుగు నెలలు గడిచినా వేతనాలు అందకపోవడం పట్ల కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది మే, జూన్ నెలలకు సంబంధించిన వేతనాలు ఇంకా చెల్లించలేదు. ఒక్కొక్క కూలీకి 4 నుంచి 7 వారాల వేతనాలు పెండింగ్లో ఉన్నా యని కూలీలు తెలిపారు. పని చేసిన 21రోజుల లోపు అందించాల్సిన వేతనాలు అధికారుల నిర్లక్ష్యం తో 4 నెలలు ఐనా ఇవ్వకపోవడం గమనార్హం. వెంటనే ఉన్నత అధికారులు స్పందించి వేతనాలు చెల్లించాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు.



## వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్ సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించి మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈనాటి కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సందీప్ మౌనిక అనూహ్య ఉషారాణి ఆనంద్ గౌడ్ పాల్గొన్నారు.

## పంద్రాగస్టు సందర్భంగా 200 జాతీయ జెండాలతో భారీ ర్యాలీ



**కోదాడ ఆగస్టు 13 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ, స్వతంత్ర దినోత్సవం సందర్భంగా సత్యమేవ జయతే సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు నాదెళ్ళ బాలకృష్ణ గారి ఆధ్వర్యంలో అమరులైన స్వతంత్ర సమరయోధులకు, అమరులైన సైనికులకు, దేశానికి వెన్నుముకైనా రైతన్నలకు సంఘీభావంగా ఖమ్మం రోడ్ లో గల నాదెళ్ళ సత్య అనంతలక్ష్మి నిలయము నుండి రామిరెడ్డి పాలెం రోడ్డు లో గల 100 అడుగుల జాతీయ జెండా వరకు 20 ట్రాక్టర్స్, 100 బైకులు, రైతులతో, కార్మికులతో, రిటైర్డ్ ఆర్మీ వారితో శుక్రవారం స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం ఎనిమిది గంటలకు ర్యాలీ నిర్వహించబడును. ఈ ర్యాలీలో 200 జాతీయ జెండాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవడం జరుగుతుంది.

## ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

**ముదిగొండ మురళీకృష్ణ ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి**

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి :** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి. జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలం పరిధిలోని ముష్టిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నంత పాఠశాలలో విద్యార్థులను బుధవారం కలిసి వారితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం డీఎస్సీ నిర్వహించి ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను పూర్తిగా నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మంచినీరు, మరుగుదొడ్లు, బెంచీలు ఏర్పాటు చేయాలని, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, మధ్యాహ్నం భోజనం సంబంధించి కేవలం 9 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని 20 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారి తో పాటు ఎం. ధనంజీ, నరేష్, మహేష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# ఇండియాస్ 100 మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ - 2025' జాబితాలో శ్రీధర్ బాబుకు చోటు

(మొదటి పేజీ తరువాయి)

సమ్మిట్ నిర్వహణలోనూ మంత్రి శ్రీధర్ బాబు కీలకంగా వ్యవహరించారు. తెలంగాణలో ఏఐ ఎకో సిస్టమ్ ను మరింత బలోపేతం చేసేలా 2025%-%26లో 100 గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లను ప్రారంభించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. ఆర్ అండ్ డీ, నూతన ఆవిష్కరణలు, అత్యంత నైపుణ్యమున్న మానవ వనరులను తయారు చేయాలనే సంకల్పంతో ఏర్పాటు కానున్న ఏఐ యూనివర్సిటీ విషయంలోనూ కీలకంగా వ్యవహరిస్తున్నారు' అని ప్రశంసించారు. ఏఐ రంగంలో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమయ్యేలా మంత్రి శ్రీధర్ బాబుకు దక్కిన ఈ గుర్తింపు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

**సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సహంతోనే ఈ గుర్తింపు బీ మంత్రి శ్రీధర్ బాబు**



ఇది నా ఒక్కడికి లభించిన గుర్తింపు కాదు. యావత్తు తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవం. సమ్మిళిత వృద్ధి, మెరుగైన జీవితాలను అందించేందుకు ఏఐని వినియోగించాలన్న మా ప్రభుత్వ సుదూర దృష్టికి ఈ గుర్తింపు నిదర్శనం. సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సాహంతోనే నాకు ఈ జాబితాలో చోటు దక్కింది. ఆయన నాయకత్వంలో తెలంగాణను ఏఐ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్ గా తీర్చిదిద్దేలా పకడ్బందీ కార్యాచరణతో ముందుకెళ్తున్నాం. నూతన ఆవిష్కరణలకు సమానత్వాన్ని జోడించి, సాంకేతిక పురోగతి ఫలితాలు రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందేలా కృషి చేస్తున్నాం.

# మహమ్మదాబాద్ గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యం

**అధికార పార్టీ నాయకుడి ఇంటి ముందు ట్యాంక్ కి నీటి సరఫరా**

**నీటి కోసం గ్రామ ప్రజల ఇబ్బందులు-కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి**



**క్రైమ్ మిర్రర్, సంస్థాన్ నారాయణపురం:** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ని మహమ్మదాబాద్ గ్రామ పంచాయతీ కార్యదర్శి తీరుతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడ్తునట్లు పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే గ్రామ ప్రజల అవసరాల కోసం గ్రామం లో ఆరు వాటర్ ట్యాంక్ లు నిర్మించారు. కార్యదర్శి నిర్లక్ష్యం వలన గత ఎనిమిది నెలల నుండివాటర్ ట్యాంక్ లలో నీరు లేక గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో ఆరు వాటర్ ట్యాంకులు ఉన్న ఎనిమిది నెలల నుండి ఏ ట్యాంకులో వాటర్ పెట్టకుండా అధికార పార్టీ నాయకుడి ఇంటి ముందు ఉన్న వాటర్ ట్యాంక్ కి ప్రతిరోజు నీటి సరఫరా చేస్తున్నాడని ట్యాంక్ నిండి గంటల కొద్దిగా నీరు రోడ్డు పై వృధా గా పోతున్న పట్టించు కోవడం లేదన్నారు. ఈ విషయంపై గ్రామస్తులు చాలాసార్లు గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేసిన అయన తిరిగి అదే వాటర్ ట్యాంక్ లో నీటిని నింపడం లో అంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి సమస్య పరిస్కరించి,గ్రామ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# తెలంగాణ ఉద్యమ నాయకులపైన మీ కుట్రలు సాగనివ్వము



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** కోదండరామ్ ని పరిపాలనలో భాగస్వామ్యం కాకుండా చేసిన బిఆర్ఎస్ చేసే కుట్రలను తెలంగాణ ప్రజలు హర్షించరని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష, అరవైయేండ్ల నిరీక్షణ, మా తెలంగాణ మాగ్గావాలె' అని ఊరూవాడ ఒక్కటి చేసి సబ్బండ వర్ణాలను ఏకంచేసి తెలంగాణ సాదనలో కీలక పాత్ర వహించిన కోదండరామ్ పైననా మీ కుట్రలు నిఖార్సయిన ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని మంటగలపడానికి, వారి అస్తిత్వాన్ని అవహేళన చేయడానికి బిఆర్ఎస్ పన్నని కుట్రలు లేవు. ఆడని డ్రామా లేదు. నాడు సమక్యవాదుల కుతంత్రాలను తిప్పికొట్టడానికి ఉద్యమ తీవ్రతను స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటి చెప్పడానికి దండోరా వేసి దండును కూడగట్టి జై తెలంగాణ అంటూ పురుడు పోసుకున్నది కోదండరామ్ ఛైర్మన్ గా తెలంగాణ జెయింట్ యాక్షన్ కమిటి ఆద్వర్యంలో సకల జనుల సమ్మె, సాగరహారం లాంటి అందోలనలతోనే కదా తెలంగాణ రాష్ట్రం సహకారం అయ్యింది. అలాంటి నిఖర్సైన తెలంగాణ ఉద్యమ నాయకుడి పైనానా మీ అక్కసు తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకగా పరిపాలనా కొనసాగాలి అన్నందుకా, తెలంగాణ అస్తిత్వాన్ని గొప్పగా చాటేలా పరిపాలన ఉండాలన్నందుకా కోదండరామ్ గారిపైనా పగా తెలంగాణ పునర్నిర్మాణంలో ఎక్కడ ముఖ్య భూమిక పోషిస్తాడో అన్న దుష్ట సంకల్పంతో కోదండరామ్ ని పరిపాలనలో భాగస్వామ్యం కాకుండా చేసిన బిఆర్ఎస్ చేసే కుట్రలను తెలంగాణ ప్రజలు హర్షించరని బిఆర్ఎస్ నాయకులు గ్రహించాలని పాండురంగా రెడ్డి అన్నారు.